NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK

# Thank You

## You all made us proud

# SVCET(A), CHITTOOR, IS NOW RANKED IN 151-200 BAND, AMONG TOP ENGINEERING COLLEGES BY NIRF, MHRD, GOVT. OF INDIA.

**SRI VENKATESWARA COLLEGE OF ENGINEERING & TECHNOLOGY**
(AUTONOMOUS)

Accredited by NBA, New Delhi & NAAC A Grade Bengaluru | Affiliated to JNTUA, Ananthapuramu
Recognized by UGC under 12(B) & 2(f) | Approved by AICTE, New Delhi
R.V.S. Nagar, Tirupati Road, Chittoor - 517 127 (A.P) | Website: www.svcetedu.org | E-mail: office@svcetedu.org

# ఎస్వీ సెట్‌కు అరుదైన గౌరవం

★ జాతీయ స్థాయిలోఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు
★ రాయలసీమలో ఏకైక, రాష్ట్ర స్థాయిలో ఆరు కళాశాలల్లో స్థానం
★ యాజమాన్యం, అధ్యాపకుల కృషితోనే సాధ్యమన్న ప్రిన్సిపాల్

చిత్తూరు, ఏప్రిల్ 4: చిత్తూరు నగరం ఆర్‌విఎస్ నగరంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎస్వీ సెట్) అరుదైన గౌరవం దక్కింది. భారత మానవ వనరుల మంత్రిత్వ శాఖ మంగళవారం జాతీయ స్థాయిలో విడుదల చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) లో151-200 ర్యాంక్ బాండ్ పొందింది. అదే క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని అర్హత సాధించిన ఆరు ఇంజనీరింగ్ కళాశాలల్లో స్థానం పొందడంతో పాటు, అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని 138 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో చోటు సంపాదించుకున్న ఏకైక ఇంజనీరింగ్ కళాశాలగా నమోదైంది. ఈ సందర్భంగా ఎస్వీ సెట్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ తమ కళాశాలలో విలేఖరులతో మాట్లాడుతూ దేశంలోని మొత్తం 3400 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌కు 1100 కళాశాలలను పరిగణలోకి తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో 2018-19 సంవత్సరానికి గాను తమ కళాశాల 151-200



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్వీ సెట్, ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాళ్లు భాస్కర్, భాస్కర్‌రెడ్డి

ర్యాంక్ బాండ్‌లో చోటు సంపాదించుకోవడం హర్షణీయం అన్నారు. కళాశాల ఛైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ ఛైర్మన్ రావూరి శ్రీనివాస్‌తో పాటు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కృషితోనే రాయలసీమకే తలమానికంగా తమ కళాశాలకు జాతీయ స్థాయి ర్యాంకు సాధ్యమైయ్యిందన్నారు.


**ఎస్వీ నర్సింగ్ కళాశాలకూ ఉత్తమ ర్యాంకు**

ఎస్వీ సెట్‌కు అనుబంధంగా కొనసాగుతున్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి సైతం జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు లభించింది. ఈ కళాశాల జాతీయ స్థాయిలో అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని ఫార్మసీ కళాశాలల్లో ర్యాంకు పొందిన కళాశాల, జాతీయ స్థాయిలో 51-75 ర్యాంక్ బాండ్‌లో చోటు సంపాదించుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం సంతోషానిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎస్వీ సెట్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. లోకనాథరెడ్డి, ఎన్ఐఆర్ఎఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ టి సునీల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


# ఎస్వీ సెట్‌కు అరుదైన గౌరవం

★ జాతీయ స్థాయిలోఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు
★ రాయలసీమలో ఏకైక, రాష్ట్ర స్థాయిలో ఆరు కళాశాలల్లో స్థానం
★ యాజమాన్యం, అధ్యాపకుల కృషితోనే సాధ్యమన్న ప్రిన్సిపాల్

చిత్తూరు, ఏప్రిల్ 4: చిత్తూరు నగరం ఆర్‌విఎస్ నగరంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎస్వీ సెట్) అరుదైన గౌరవం దక్కింది. భారత మానవ వనరుల మంత్రిత్వ శాఖ మంగళవారం జాతీయ స్థాయిలో విడుదల చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) లో151-200 ర్యాంక్ బాండ్ పొందింది. అదే క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని అర్హత సాధించిన ఆరు ఇంజనీరింగ్ కళాశాలల్లో స్థానం పొందడంతో పాటు, అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని 138 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో చోటు సంపాదించుకున్న ఏకైక ఇంజనీరింగ్ కళాశాలగా నమోదైంది. ఈ సందర్భంగా ఎస్వీ సెట్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ తమ కళాశాలలో విలేఖరులతో మాట్లాడుతూ దేశంలోని మొత్తం 3400 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌కు 1100 కళాశాలలను పరిగణలోకి తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో 2018-19 సంవత్సరానికి గాను తమ కళాశాల 151-200


విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్వీ సెట్, ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాళ్లు భాస్కర్, భాస్కర్‌రెడ్డి

ర్యాంక్ బాండ్‌లో చోటు సంపాదించుకోవడం హర్షణీయం అన్నారు. కళాశాల ఛైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ ఛైర్మన్ రావూరి శ్రీనివాస్‌తో పాటు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కృషితోనే రాయలసీమకే తలమానికంగా తమ కళాశాలకు జాతీయ స్థాయి ర్యాంకు సాధ్యమైయ్యిందన్నారు.

**ఎస్వీ నర్సింగ్ కళాశాలకూ ఉత్తమ ర్యాంకు**

ఎస్వీ సెట్‌కు అనుబంధంగా కొనసాగుతున్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి సైతం జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు లభించింది. ఈ కళాశాల జాతీయ స్థాయిలో అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని ఫార్మసీ కళాశాలల్లో ర్యాంకు పొందిన కళాశాల, జాతీయ స్థాయిలో 51-75 ర్యాంక్ బాండ్‌లో చోటు సంపాదించుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం సంతోషానిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎస్వీ సెట్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. లోకనాథరెడ్డి, ఎన్ఐఆర్ఎఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ టి సునీల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కళాశాలల ర్యాంకింగ్‌లో ఎస్వీసెట్‌కి చోటు

## అదే బాటలో ఎస్వీకాప్ కళాశాల

**ఆర్వీఎస్ నగర్(చిత్తూరు విద్య), న్యూస్‌టుడే:** కేంద్ర మానవ వనరుల శాఖ ప్రకటించిన ఎన్ఐఆర్ ర్యాంకుల్లో చిత్తూరులో ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల, శ్రీవేంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఫార్మసీ మంచి స్థానాలు సాధించాయని ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ భాస్కర్, భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలో దాదాపు 130 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయని ప్రిన్సిపల్ భాస్కర్ వివరించారు. వీటిల్లో ఎస్వీసెట్‌కు 151-200 ర్యాంకు బ్యాండ్ లభించిందని చెప్పారు. ర్యాంకులు నిర్ణయించడానికి 5 రకాలను పరిగణలోకి తీసుకుంటారని టీచింగ్ లెర్నింగ్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ అవుట్ కమ్, అవుట్ రీచ్ అండ్ ఇన్‌క్లూసివిటీ, పెర్సెప్షన్‌లో వచ్చిన వాటిని లెక్కించిన తర్వాత ర్యాంకులను ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్లలో పరిశోధన చేసేందుకు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్వీ సెట్ ప్రిన్సిపల్ భాస్కర్, ఎస్వీకాప్ ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి

* శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (ఎస్వీకాప్) 51-75 ర్యాంకు బ్యాండ్ సాధించిందని ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. ఈ ర్యాంకు సాధించడం ద్వారా పరిశోధన రంగంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

9:20

సాక్షి

11/34

## ఎస్వీసెట్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు

**చిత్తూరుఎడ్యుకేషన్:** స్థానిక మురకంబట్టు వద్ద ఉన్న ఎస్వీసెట్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేంవర్క్ ర్యాంకులు వచ్చాయని ఆ కళాశాలల ప్రిన్సిపాళ్లు భాస్కర్, భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. వారు బుధవారం తమ కళాశాలలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఈ ర్యాంకులను వెల్లడించినట్లు చెప్పారు. అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలో ఉన్న కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, వైఎస్సార్ కడప రీజియన్‌లో ఉన్న కళాశాలల్లో ఎస్వీసెట్ కళాశాలలకు మాత్రమే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు రావడం గర్వకారణమన్నారు. ఇంజినీరింగ్ కళాశాలకు 151-200, ఫార్మసీ కళాశాలకు వచ్చిన 51-75 ర్యాంకు వచ్చినందున తమ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. ఈ ర్యాంకింగ్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 2019 ఏప్రిల్ వరకు అమలులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను చైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ లోకనాథరెడ్డి, ర్యాంకింగ్ పర్యవేక్షకులు సునీల్‌కుమార్‌రెడ్డి, ఏ.ఓ. రుకేష్‌రెడ్డి అభినందించారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాళ్లు

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో

# ఎస్వీసెట్, ఎస్వీకాప్ సత్తా

చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 4: నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో చిత్తూరులో రావూరి విద్యా సంస్థలు ఎస్వీసెట్,ఎస్వీకాప్ సత్తా చాటుకున్నాయని ఆయా సంస్థల ప్రిన్సిపాళ్ళు డాక్టర్ భాస్కర్, డాక్టర్ భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఎస్వీసెట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో జేఎన్‌టీయు అనంతపురం రీజియన్ పరిధిలోని 130 వరకూ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలుండగా శ్రీవెంకటేశ్వరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎస్వీసెట్)కు మాత్రమే 151-200 ర్యాంకు బాండ్‌లో స్థానం లభించిందన్నారు. ఈ ర్యాంకు పరిశోధనా రంగంలో తమ కళాశాల విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు.ప్లేస్‌మెంట్ల విషయంలోనూ తమ విద్యార్థులకు అవకాశాలు కల్పించడానికి అనేక ప్రధాన కంపెనీలు ముందుకు వస్తాయన్నారు.ఫార్మసీ విభాగంలో జేఎన్‌టీయు అనంతపురం రీజియన్‌లో తమ శ్రీవెంకటేశ్వరా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (ఎస్వీకాప్) 51-75 ర్యాంకు బాండ్‌లో నిలవడం ద్వారా అత్యుత్తమ ర్యాంకు సాధించిందన్నారు. ఐదు జిల్లాల పరిధిలో మొత్తం 38 ఫార్మసీ కాలేజీలుండగా తమ కాలేజీ మాత్రమే ఈ ర్యాంకు సాధించిదని వివరించారు. ఎన్ఐఆర్ఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ టీసునీల్‌కుమార్‌రెడ్డి, ఎస్వీసెట్ వైస్ ప్రిన్సిపాల్ లోకనాథ రెడ్డి, ఎస్వీకాప్ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీశివసుబ్రమణ్యన్, పీఆర్వో రుకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కాగా ఎస్వీసెట్, ఎస్వీకాప్ కళాశాలలు ర్యాంకులు సాధించడం పట్ల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రావూరి వెంకటస్వామి, వైస్ చైర్మన్ రావూరి శ్రీనివాస్, డైరెక్టర్ కాలీదీ శ్రీనివాస్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తమ విద్యాసంస్థల పనితీరును గుర్తించినందుకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలల అధ్యాపక బృందాన్ని అభినందించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్వీసెట్, ఎస్వీకాప్ ప్రిన్సిపాళ్ళు

